APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ మంగళవారం 16, జూన్ 2026 సంపుటి: 01 సంచిక :20 పేజీలు : 04 వెల: 2-00/-

## రాష్ట్రపతి భవన్‌లో కళల వైభవం

- సంప్రదాయ చిత్రకారులతో భేటీ
- భారతీయ కళలకు రాష్ట్రపతి ప్రోత్సాహం
- భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 15 : భారతీయ సంప్రదాయ కళల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో నివసిస్తున్న సంప్రదాయ సూక్ష్మ చిత్రకళాకారులను కలుసుకున్నారు. 'ఆర్టిస్ట్స్ ఇన్ రెసిడెన్స్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి భవన్‌లో బస



2లో



2లో

## బాల్య వివాహాల పై రాష్ట్రవ్యాప్త పోరు

- తరుణితో ప్రభుత్వం ఒప్పందం
- బాలికల సాధికారతకు ప్రాధాన్యం
- అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం

హైదరాబాద్, జూన్ 15: రాష్ట్రంలో బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణలను అరికట్టేందుకు తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ దిశగా బాలికల సాధికారత, బాల్య వివాహాల నిరోధం, మానవ అక్రమ రవాణా నివారణ వంటి అంశాల్లో రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న త-రుణి స్వచ్ఛంద సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బాల్య వివాహం కేవలం

## రాజకీయాల్లోకి రాఘవ లారెన్స్?

- సానుకూల నిర్ణయం ప్రకటించిన నటుడు
- తమిళ రాజకీయాల్లో కొత్త చర్చ
- ఉప ఎన్నికలపై ఆసక్తి

చెన్నై, జూన్ 15 : ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారనే ఊహాగానాలకు ఆయన తాజా వ్యాఖ్యలు మరింత బలం చేకూర్చాయి. ప్రజలు,అభిమానుల నుంచి వస్తున్న విస్తృత మద్దతు



2వ పేజీలో

## సుజనా ఫౌండేషన్ వైద్య సేవలు అభినందనీయం



- కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం ఎస్ బేగ్

విజయవాడ అనంత సూర్య ప్రతినిధి వైద్యం ఖరీదైన ప్రస్తుత పరిస్థితుల్లో ఎమ్మెల్యే సుజనా చౌదరి, సుజనా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం ఎస్ బేగ్ కొనియాడారు. హెచ్ బి కాలనీలో నిర్వహించిన సుజనా ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాన్ని కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం ఎస్ బేగ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సందర్శించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఎం ఎస్ బేగ్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి గొప్ప సేవా తత్పరుడన్నారు .డెంటల్, కంటి పరీక్షలు ఆర్థోపెడిక్, ఈసీజీ, ఎక్స్ రే, 2డి ఎకో వంటి పరీక్షలు నిర్వహిస్తూ కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం మంచి పరిణామమని తెలిపారు .అభివృద్ధి సంక్షేమ సూచికలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వీకెండ్ లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పశ్చిమ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎం ఎస్ బేగ్ కోరారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ ఆరోగ్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ ,ఎక్స్ రే ,వంటి పరీక్షలు నిర్వహించారు.. జనరల్ మెడిసిన్, డెంటల్, కంటి పరీక్షలు వంటి అనారోగ్యాలతో బాధపడుతున్న 120 మందికి నిపుణులైన వైద్యుల బృందం ప్రత్యేక శ్రద్ధతో చికిత్సలు అందించారు అవసరమైన వారికి అక్కడికక్కడే ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఆంధ్ర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దిలీప్ (జనరల్ మెడిసిన్ )శంకర నేత్ర వైద్యాలయం డాక్టర్ వీర్ల అంకమ్మ, డాక్టర్ అశ్విత, టెక్నీషియన్స్ మరియు కూటమి నేతలు యేదుపాటి రామయ్య, దుర్బేసుల హుస్సేన్,పత్సవ మల్లికార్జున, తిరుపతి అనూష, బ్రహ్మారెడ్డి, ఎస్ డి అలీ, స్రవంతి, ప్రేమ, మొవ్వ విజయ, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు ఈ వైద్య శిబిరంలో తమ సేవలు అందించారు.

## దేశ సమైక్యతే జనసేన సిద్ధాంతం



2లో

- జాతీయ సమగ్రతకు కట్టుబాటు
- విభజన శక్తులపై పోరాటం
- ఢిల్లీ వేదికగా పవన్ పిలుపు

న్యూఢిల్లీ, జూన్ 15 : దేశ సమగ్రత, సమైక్యతకు భంగం కలిగించే ఏ శక్తినైనా జనసేన పార్టీ గట్టిగా ఎదుర్కొంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. "దేశమే మొదటి ప్రాధాన్యం.. మిగతావన్నీ తరువాతే" అనే సిద్ధాంతంతో జనసేన పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన "జాతీయ సమైక్యత కోసం.. సేన ప్రస్థానం" సమావేశంలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. దేశాన్ని విభజించే ఆలోచనలు, ప్రాంతీయ విద్వేషాలు, ప్రజల మధ్య చిచ్చు పెట్టే శక్తులకు జనసేన ఎప్పటికీ వ్యతిరేకమని పవన్ కళ్యాణ్ తెలిపారు.దేశ సమగ్రత, సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే కుట్రలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. దేశ ప్రయోజనాల కోసం పోరాడటమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. 2014లో జనసేన పార్టీ ప్రారంభమైనప్పుడు అధికారం లేదా పదవుల కోసం కాకుండా దేశం కోసం పనిచేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చామని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. గత పన్నెండు సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో సవాళ్లు, పరాజయాలు ఎదురైనా పార్టీ తన సిద్ధాంతాల నుంచి వెనక్కి తగ్గలేదన్నారు. ప్రస్తుతం లక్షలాది మంది కార్యకర్తలతో బలమైన ప్రజా శక్తిగా జనసేన ఎదిగిందని పేర్కొన్నారు.



2లో

## ధర్మవరం ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష

- వైద్య సేవల మెరుగుదలకు చర్యలు
- బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుపై చర్చ
- రోగులకు నాణ్యమైన సేవలే లక్ష్యం

ధర్మవరం, జూన్ 15 : ధర్మవరం ఏరియా ఆసుపత్రిని మరింత ఆధునిక వైద్య సేవలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొన్న ఆయన,

## సింగపూర్ పెట్టుబడులకు ఏపీ ఆహ్వానం

- పెట్టుబడులపై చంద్రబాబు దృష్టి
- అత్యాధునిక రంగాలకు ప్రాధాన్యం
- ఏపీ సామర్థ్యాలపై వివరణ

సింగపూర్, జూన్ 15 : ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనలో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సింగపూర్‌లో భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో ఆయన భేటీ అయ్యారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్‌కు చెందిన ప్రముఖ సంస్థలను



2వ పేజీలో

## సివిల్స్ విజేతలకు గవర్నర్ అభినందనలు

- స్నేహ మిలన్ సమారోహ్‌లో ముఖ్య అతిథిగా హాజరు
- వెనుకబడిన వర్గాల యువతకు ప్రోత్సాహం
- నాణ్యమైన మార్గదర్శకత్వంతో విజయాలు సాధించాలని పిలుపు



2లో

## రాష్ట్ర శ్రేయస్సు కోసం రుద్రాభిషేకం

- లోకేష్-బ్రాహ్మణి దంపతుల ప్రత్యేక పూజలు
- మహాశివుడికి ఏకాదశ రుద్రాభిషేకం
- ప్రజా సంక్షేమం కోసం ప్రార్థనలు

2లో



హైదరాబాద్, జూన్ 15 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు, సంక్షేమం కోసం విద్య, సమాచార సాంకేతిక శాఖల మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం హైదరాబాద్‌లోని తమ నివాసంలో వేద పండితుల ఆధ్వర్యంలో ఏకాదశ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. పరమేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన సోమవారం సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేపట్టారు. వేద పండితులు మహాన్యాస పూర్వకంగా రుద్రాభిషేకాన్ని నిర్వహించగా, లోకేష్--బ్రాహ్మణి దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధి నెలకొనాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని వారు ప్రార్థించారు. అలాగే రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, రైతులు, విద్యార్థులు, మహిళలు అభ్యున్నతి సాధించాలని సంకల్పించారు.రుద్రాభిషేకం సందర్భంగా మహాశివుడికి పాలు, పన్నీరు, తేనె, గంధం, పుష్పాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. వేద పండితులు రుద్రం, చమకం, శివ స్తోత్రాలను పారాయణం చేస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. హిందూ సంప్రదాయంలో రుద్రాభిషేకానికి విశిష్ట స్థానం ం ఉందని పండితులు తెలిపారు. ఈ పూజలు నిర్వహించడం ద్వారా ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి,

## 19 నుంచి భారీ వర్షాల హెచ్చరిక

- రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తం
- విపత్తుల నిర్వహణకు ముందస్తు చర్యలు
- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు

2వ పేజీలో



# సింగపూర్ పెట్టుబడులకు ఏపీ ఆహ్వానం

(మొదటి పేజీ తర్వాత)

ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను చంద్రబాబు వివరించారు. ఆహార ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం సాంకేతిక రంగాల్లో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు, అనుకూల పారిశ్రామిక విధానాలు రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. వ్యవసాయ రంగంలో కూడా ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రత్యేక స్థానం సంపాదించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర రైతులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన ఉద్యాన పంటలను ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే అనేక వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని, భవిష్యత్తులో ఆహార ఉత్పత్తుల ట్రేసబిలిటీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. రోబోటిక్స్, వైద్య పరికరాల తయారీ, హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. ఈ రంగాల్లో పెట్టుబడులు పెరిగితే రాష్ట్ర యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచ పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్ వేగవంతమైన నిర్ణయాలు, పారదర్శక పాలన, అనుకూల వ్యాపార వాతావరణంతో ఆకర్షణీయ గమ్యస్థానంగా మారుతోందని ముఖ్యమంత్రి వివరించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యాలు కీలకమని భావిస్తున్న ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. సింగపూర్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేలా మరిన్ని చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ భేటీ రాష్ట్రంలో కొత్త పెట్టుబడులకు మార్గం సుగమం చేసే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# ధర్మవరం ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష

(మొదటి పేజీ తర్వాత)

ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, రోగుల అవసరాలపై అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ఆరోగ్య సేవల నాణ్యత పెంపుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అంటువ్యాధులు కాని దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స కోసం పనిచేస్తున్న ఎన్‌సీడీ క్లినిక్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నివారణాత్మక ఆరోగ్య సేవలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య పరిస్థితులను మరింత మెరుగుపరచాలని సమావేశంలో నిర్ణయించారు. రోగులు, వారి కుటుంబ సభ్యులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. ఆసుపత్రి ప్రాంగణం నుంచి వార్డుల వరకు పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. రక్త నిల్వల అందుబాటు పెరగడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. అలాగే పారామెడికల్ సిబ్బంది కొరతను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఫార్మసీ సేవల బలోపేతం, మందుల లభ్యత, రోగులకు వేగవంతమైన సేవల అందుబాటుపై కూడా మంత్రి సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం మరింత పెరిగేలా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో, సమర్థవంతంగా, ఆధునిక వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# రాజకీయాల్లోకి రాఘవ లారెన్స్?

(మొదటి పేజీ తర్వాత)

నేపథ్యంలో రాజకీయ ప్రవేశంపై తాను సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు లారెన్స్ వెల్లడించారు. త్వరలోనే దీనిపై పూర్తి స్థాయి ప్రకటన చేస్తానని స్పష్టం చేశారు. చెన్నైలోని తన నివాసంలో అభిమానులతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడిన లారెన్స్, రాజకీయాల్లోకి రావాలంటూ అనేక మంది కోరుతున్నారని తెలిపారు. ప్రజల నుంచి లభిస్తున్న ప్రేమ, విశ్వాసం తనను ఆలోచింపజేసిందని పేర్కొన్నారు. అందుకే రాజకీయ భవిష్యత్తుపై ఒక నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు. అయితే తుది ప్రకటనను సరైన సమయంలో వెల్లడిస్తానని చెప్పారు. త్వరలో తన తల్లి, అభిమానులు, మద్దతుదారులతో కలిసి భారీ సమావేశం నిర్వహించనున్నట్లు లారెన్స్ తెలిపారు. ఆ సమావేశంలో తన రాజకీయ ప్రయాణానికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తానని పేర్కొన్నారు. దీంతో ఆయన ఏ పార్టీ తరఫున రాజకీయాల్లోకి వస్తారు, ఏ బాధ్యతలు చేపడతారనే అంశాలపై ఆసక్తి నెలకొంది. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి విజయ్ నాయకత్వంలోని పార్టీ ఘన విజయం సాధించింది. రెండు స్థానాల్లో విజయం సాధించిన విజయ్ ఒక నియోజకవర్గానికి రాజీనామా చేయడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఆ స్థానం నుంచి రాఘవ లారెన్స్ పోటీ చేసే అవకాశం ఉందనే ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. గతంలో ఒక వీడియో సందేశం ద్వారా రాజకీయాల్లోకి రావాలా వద్దా అనే అంశంపై ప్రజల అభిప్రాయాన్ని లారెన్స్ కోరారు. తన సేవా కార్యక్రమాలకు లభించిన మద్దతు, ప్రజల స్పందన తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆ స్పందన ఆధారంగానే రాజకీయ ప్రవేశంపై ముందడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా పాఠశాలలు, దేవాలయాల సమీపంలోని మద్యం దుకాణాల మూసివేత వంటి అంశాలపై విజయ్ పార్టీ విధానాలను లారెన్స్ బహిరంగంగా ప్రశంసించారు. దీంతో ఆయన ఆ పార్టీలో చేరే అవకాశాలపై మరింత చర్చ జరుగుతోంది. సభ్యత్వం, ఎన్నికల బరిలో నిలిచే అంశంపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో తమిళ రాజకీయాల్లో కొత్త సమీకరణాలపై అందరి దృష్టి నిలిచింది.

# సివిల్స్ విజేతలకు గవర్నర్ అభినందనలు

(మొదటి పేజీ తర్వాత)

న్యూఢిల్లీ, జూన్ 15 : జనకల్యాణ్ శిక్షా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక కార్యక్రమం "స్నేహ మిలన్ సమారోహ్--2026"లో తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఢిల్లీలోని ఛత్తర్‌పూర్ ప్రాంతంలోని తేరాపంథ్ భవన్‌లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్య, యువత సాధికారత, సివిల్ సర్వీసెస్‌లో యువత విజయాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా సంకల్ప్ సంస్థ మార్గదర్శకత్వంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులను గవర్నర్ అభినందించారు. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పరీక్షల్లో ఒకటైన సివిల్ సర్వీసెస్‌లో ప్రతిభ కనబరిచిన యువతకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన, సాధారణ కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన యువతకు నాణ్యమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తూ వారిని ఉన్నత స్థానాలకు చేర్చడంలో సంకల్ప్ సంస్థ చేస్తున్న కృషిని గవర్నర్ ప్రశంసించారు. ప్రతిభకు సరైన దిశానిర్దేశం లభిస్తే యువత అసాధ్యాలను సైతం సాధించగలరని అన్నారు. భవిష్యత్ నాయకత్వాన్ని తీర్చిదిద్దడంలో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని గవర్నర్ పేర్కొన్నారు. సమాజంలో ఉన్న ప్రతిభావంతులైన యువతకు అవకాశాలు కల్పించడం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయవచ్చని చెప్పారు. యువత తమ లక్ష్యాల సాధనలో క్రమశిక్షణ, కృషి, పట్టుదలను అలవర్చుకోవాలని సూచించారు. సివిల్ సర్వీసెస్ వంటి ఉన్నత పరీక్షల్లో విజయాలు సాధించడం ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశాలు మరింత విస్తృతమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిర్వాహకులను అభినందించిన గవర్నర్, విద్య ద్వారా సామాజిక మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువత సామర్థ్యాలను వెలికితీసి దేశాభివృద్ధికి ఉపయోగపడేలా తీర్చిదిద్దే కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# 19 నుంచి భారీ వర్షాల హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 15: రాష్ట్రంలో ఈ నెల 19వ తేదీ నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అన్ని జిల్లాల అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సోమవారం రాష్ట్ర స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత స్పందించడం కంటే వాటి ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు రెవెన్యూ, విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు

# రామమందిర విరాళాల వివాదం

(మొదటి పేజీ తర్వాత)

విమర్శలు వినిపిస్తుండగా, ఈ వ్యవహారం ఇప్పుడు రాజకీయంగా కూడా వేడెక్కుతోంది. ఆలయ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న ట్రస్టు నుంచి వచ్చిన వివరణ అనేక వర్గాలను సంతృప్తిపరచలేకపోవడంతో వివాదం మరింత ముదురుతోంది. ఈ ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరపాలనే డిమాండ్లు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ వివాదానికి సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ చేసిన ఆరోపణలే ప్రధాన కారణంగా మారాయి. సామాజిక మాధ్యమ వేదికలో ఆయన చేసిన వ్యాఖ్యల అనంతరం ఈ అంశం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఆరోపణలు వెలుగులోకి వచ్చిన తర్వాత శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ స్పందించారు. ట్రస్టు కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు అంతర్గత తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం కూడా అదే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి అక్రమాలకు సంబంధించిన ఆధారాలు లభించలేదని కూడా స్పష్టం చేశారు. అయితే ట్రస్టు వివరణపై ప్రతిపక్షాలతో పాటు కాషాయ శిబిరంలోని కొందరు నాయకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయోధ్యకు చెందిన దంత వైద్యుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు రజనీష్ సింగ్ ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. విరాళాల సేకరణ నుంచి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే వరకు మొత్తం ప్రక్రియపై ప్రత్యేక తనిఖీ నిర్వహించాలని ఆయన కోరారు. ట్రస్టు మౌనం ప్రజల్లో అనుమానాలను పెంచుతోందని, అందువల్ల నిజానిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంలో ట్రస్టుతో సంబంధం ఉన్న కొందరు మతపెద్దలు కూడా తమ సందేహాలను బహిరంగంగా వ్యక్తం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రస్టు అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్ వారసుడిగా భావిస్తున్న కమల్ నయన్ దాస్ కూడా విచారణ జరగాలని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో విచారణ నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యుల తీరుపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.

# రాష్ట్రపతి భవన్‌లో కళల వైభవం

(మొదటి పేజీ తర్వాత)

చేస్తున్న కళాకారులు తమ కళా ప్రదర్శనలను రాష్ట్రపతికి వివరించారు. ఈ సందర్భంగా రాజస్థానీ, పహారీ, గులేర్, కాంగ్రా వంటి ప్రసిద్ధ భారతీయ సూక్ష్మ చిత్రకళా సంప్రదాయాలను ప్రతిబింబించే కళాఖండాలను కళాకారులు ప్రదర్శించారు. భారతీయ సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ కళారూపాలను రాష్ట్రపతి ఆసక్తిగా పరిశీలించి కళాకారులతో ముచ్చటించారు. 'ఆర్టిస్ట్స్ ఇన్ రెసిడెన్స్' కార్యక్రమం భారతదేశ కళా సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పే విశిష్ట వేదికగా నిలుస్తోందని రాష్ట్రపతి భవన్ వర్గాలు పేర్కొన్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తోంది. భారతీయ కళారూపాలు కేవలం సృజనాత్మక వ్యక్తీకరణ మాత్రమే కాకుండా దేశ సాంస్కృతిక గుర్తింపును కాపాడే విలువైన వారసత్వమని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. తరతరాలుగా కొనసాగుతున్న జీవంతమైన కళా సంప్రదాయాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సంప్రదాయ కళలను యువతకు చేరువ చేయడం ద్వారా వాటి ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు అందించవచ్చని రాష్ట్రపతి సూచించారు. కళాకారుల కృషి వల్ల భారతీయ సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందుతోందని కొనియాడారు. భారతదేశ కళా వారసత్వాన్ని సంరక్షిస్తూ కొత్త తరాలకు స్ఫూర్తినిచ్చే దిశగా రాష్ట్రపతి భవన్ చేపడుతున్న ఈ కార్యక్రమం విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. సంప్రదాయ కళారూపాల పరిరక్షణకు ఇది మరింత ఊతమిస్తుందని సాంస్కృతిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# బాల్య వివాహాలపై రాష్ట్రవ్యాప్త పోరు

(మొదటి పేజీ తర్వాత)

వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంట పొలాల్లో పనిచేసే సమయంలో పిడుగుల ప్రమాదంపై అప్రవంత్తంగా ఉండాలని హెచ్చరించారు. నెల్లూరు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా బలమైన గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. తక్కువ వ్యవధిలో ఎక్కువ వర్షం కురిసే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే స్థానిక అధికారుల సూచనలను పాటించాలని కోరారు. అదేవిధంగా శ్రీకాకుళం, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, గుంటూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని వివరించారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ వర్షాలు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలను తగ్గించి వాతావరణాన్ని చల్లబరచే అవకాశాలు ఉన్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు. వర్షాలు, పిడుగులతో కూడిన ఉరుముల సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో, భారీ ప్రకటన బోర్డుల వద్ద నిలబడకూడదని సూచించింది. అవసరమైతే సురక్షిత ప్రదేశాల్లో ఆశ్రయం పొందాలని, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను సంప్రదించాలని పేర్కొంది.

# ఆరోగ్య రంగంలో ఏఐ విప్లవం

(మొదటి పేజీ తర్వాత)

కుటుంబానికి సంబంధించిన సమస్య కాదని, సమాజ భవిష్యత్తును ప్రభావితం చేసే తీవ్రమైన సామాజిక సమస్య అని పేర్కొన్నారు. బాల్య వివాహాల కారణంగా బాలికల చదువు మధ్యలోనే ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు ఎదురుకావడం, ఆర్థిక స్వావలంబన దెబ్బతినడం వంటి అనేక ప్రతికూల పరిణామాలు చోటుచేసుకుంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. 'బాల్య వివాహం -- బతుకు ఆగం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా యువత, తల్లిదండ్రులు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఇప్పటికే బాల్య వివాహాల నిర్మూలనకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పుడు తరుణి సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి బాలికకు రక్షణ కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా అంగన్‌వాడీ సిబ్బంది, సూపర్వైజర్లు, సీడీపీవోలు, ఇతర క్షేత్రస్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణలు అందించనున్నట్లు వెల్లడించారు. బాల్య వివాహాల దుష్పరిణామాలు, మైనర్ గర్భధారణల ప్రమాదాలపై సమగ్ర అవగాహన కల్పించి వాటిని నివారించేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న తరుణి సంస్థ వ్యవస్థాపకురాలు మమతా రఘువీర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. సాంకేతిక సహకారం, శిక్షణ కార్యక్రమాలు, అవగాహన ప్రచారాల ద్వారా బాలికల భవిష్యత్తును కాపాడేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, సమాజం కలిసి పనిచేస్తే బాల్య వివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశ సమైక్యతే జనసేన సిద్ధాంతం

(మొదటి పేజీ తర్వాత)

.జనసేన భావజాలం దేశవ్యాప్తంగా విస్తరిస్తోందని ఆయన చెప్పారు. కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల నుంచి కూడా అనేక మంది పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ముందుకు వస్తున్నారని వెల్లడించారు. దేశ ప్రయోజనాలను ప్రధానంగా భావించే రాజకీయ విధానం ప్రజలకు దగ్గరవుతోందని, ఇదే పార్టీ విస్తరణకు కారణమని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సమావేశం నిర్వహించడం వెనుక ప్రత్యేక ఉద్దేశం ఉందని పవన్ కళ్యాణ్ వివరించారు. ఢిల్లీ భారత ప్రజాస్వామ్యానికి, న్యాయ వ్యవస్థకు, పరిపాలనకు, త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ప్రతి భారతీయుడి కలలు, దేశభక్తి, జాతీయ గౌరవానికి ఢిల్లీ నిలువెత్తు చిహ్నమని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దేశ విభజన సమయంలో కోట్లాది మంది ఎదుర్కొన్న విషాదాన్ని గుర్తు చేసిన పవన్ కళ్యాణ్, జాతీయ సమైక్యత విలువను ప్రతి తరం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా నేటి యువతకు దేశభక్తి, రాజ్యాంగ విలువలు, జాతీయ బాధ్యతలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం జనసేన పార్టీ నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు.

# ఆరోగ్య

(మొదటి పేజీ తర్వాత)

ముఖ్యంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక క్రతువుగా భావిస్తారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, సమాజ శ్రేయస్సు కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. కార్యక్రమం అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించి రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రోచ్చారణలు నిర్వహించారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని తల్లిదండ్రుల ఆవేదన




విజయవాడ అనంత సూర్య : ప్రైవేట్ స్కూళ్ల ఇష్టారాజ్యం. గత ఏడాది కంటే 20 శాతం ఫీజులు పెంపు. స్టేషనరీ పేరుతో అక్రమ వసూళ్లు. ఒక్కో విద్యార్థి నుంచి స్టేషనరీ కింద 2 వేల నుంచి 5 వేల వరకు వసూలు అక్రమంగా వసూలు చేస్తోందని తల్లిదండ్రుల ఆరోపణ. అన్ని ప్రైవేట్ స్కూళ్లలోనూ ఇదే పరిస్థితి. ఎంఆర్పీ కంటే ఎక్కువ రేట్లకు పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకాలు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు అమలు చేయకుండా ఇష్టానుసారంగా వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలు.అధికారులు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రుల మండిపాటు. ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్.

# రాయదుర్గం లోని విన్ ఫాస్ట్ కార్ల షోరూం యాజమాన్యం దౌర్జన్యం



విజయవాడ అనంత సూర్య ప్రతినిధి : అప్పుడే కారు కొని బయటికి వచ్చిన కస్టమర్. షోరూం ముందట ఆగిపోయిన 25 లక్షల రూపాయలు విలువ చేసే విన్ ఫాస్ట్ కారు. కారు ఆగిపోవడంతో వెంటనే షో రూమ్ కి చెప్పిన కస్టమర్.కారు ఆగిపోవడంతో తమకు సంబంధం లేదంటు కస్టమర్ ను బయటికి గెంటేసిన షో రూమ్ మేనేజ్మెంట్. 25 లక్షల పెట్టి కొనుగోలు చేసిన కారు షోరూం ముందే ఆగిపోవడంతో ఆందోళన దిగిన కస్టమర్.

# మచిలీపట్నం డివిజన్ ఇన్చార్జి డీడీఓగా ఘంటసాల ఎంపిడివో డి. సుబ్బారావు



మచిలీపట్నం అనంత సూర్య : మచిలీపట్నం ఇన్చార్జి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్గా ఘంటసాల మండలం ఎంపిడివో డి.సుబ్బారావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం ఉత్తుర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో సుబ్బారావు మాట్లాడుతూ మచిలీపట్నం డీడీఓగా పని చేస్తున్న జె.రామనాదం ఈ నెల 15 నుంచి 27 వరకు ఏపీఎస్ఐఆర్డీపీఆర్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.దీంతో ఇన్చార్జి డీడీఓగా జిల్లా కలెక్టర్ తనను నియమించినట్లు ఎంపిడివో సుబ్బారావు తెలియజేశారు.

# హామీల అమలులో కూటమి సర్కార్ విఫలం



విజయవాడ అనంత సూర్య : వైసీపీ మహిళా నేత వేముల బేబీరాణి ధ్వజం సంక్షేమ పథకాల్లో పక్షపాతం, పాఠశాలల్లో సదుపాయాల కొరతపై ఫైర్ విజయవాడ ప్రభుత్వ హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా విభాగం సెక్రెటరీ,ఏపీ బీసీ చైతన్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు, హైకోర్టు అడ్వకేట్ వేముల బేబీరాణి మండిపడ్డారు.గత రెండేళ్లుగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె ఆరోపించారు. 50 ఏళ్లు దాటిన బీసీలకు పెన్షన్లు, పిల్లలు ఎంతమంది ఉన్నా కుటుంబానికి 15 వేలు ఇస్తామన్న హామీలు గాలికొదిలేశారని విమర్శించారు.సంక్షేమ పథకాల పంపిణీలో అధికార పార్టీ వారికి అనుకూలంగా, ఇతర పార్టీల వారిపట్ల పక్షపాతం చూపుతున్నారని ఆరోపించారు. కుల, మత, పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో వాస్తవం భిన్నంగా ఉందన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్స్,బ్యాగులు వంటి కనీస సదుపాయాలు కూడా సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని ఆమె పేర్కొన్నారు.

# కేశినేని శివనాథ్ ( చిన్ని) ఆధ్వర్యంలో ఎంపీ కార్యాలయమందు" చిన్ని " స్వయంగా కేక్ కట్ చేయించి ఘనంగా "- పిళ్ళా శ్రీనివాసరావు " పుట్టినరోజు వేడుకలు



విజయవాడ అనంత సూర్య : పిళ్ళా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషాన్ని, ఒక పండుగ వాతావరణాన్ని కలుగచేసింది. మా నాయకుడు చిన్ని ఆశీస్సులు కలగడం సాక్షాత్తు ఆ పరమేశ్వరుని అనుగ్రహం పొందినంత ఆనందం కలిగింది. ఈ కార్యక్రమంలో పలువు ౦ ు నా య ు క ు ల ు , అభిమానులు,పాల్గొని ఈ పుట్టినరోజు వేడుకను మరింత శోభాయమానంగా జరిపించారు.

# వైసిపి సోషల్ మీడియా అంటే కూటమి ప్రభుత్వానికి వణుకు

**వైఎస్సార్ సీపీ అధికార ఖాతాలను ఇండియా లో రాకుండా చేయడంపై షేక్ బాబా సలామ్ మండిపాటు**

అనంతపురం, జూన్ 15 అనంత సూర్య : కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికపుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చేరవేస్తూ ప్రజా వ్యవస్థ ను చైతన్యం చేస్తున్నారనే అక్కసుతోనే కూటమి ప్రభుత్వం వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా విభాగం పై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్ మండి పడ్డారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యినపుడు నుంచి వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను , నాయకులపై అక్రమ కేసులు పెట్టడం కాకుండా వేధింపులకు గురి చేశారు అని అదే విధంగా ఇపుడు మరి వైఎస్సార్ సీపీ కి సంబంధించిన అధికార ఖాతాలను ప్రజలకు అందుబాటులో లేకుండా చేయడం హేమం అన్నారు, కూటమి ప్రభుత్వ అక్రమాలు , అవకతవకలు , వైఫల్యాలను సాక్ష్యాధారాలతో ప్రజా వ్యవస్థ కు చేరవేయడం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం ముందంజ లో ఉందని తెలిపారు . ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు వైఎస్సార్ సీపీ అధికార ఖాతాలను వెంటనే పునరుద్ధరించాలని వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్ డిమాండ్ చేశారు




# కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ వెరిఫికేషన్ సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని - ఏరుబోతు రమణ





విజయవాడ అనంత సూర్య : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు. రమణారావు తెలిపారు . విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు ఆదేశాల మేరకు 57వ డివిజన్ బూత్ ఇంచార్జిలతో సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో రమణారావు ఓటర్ సర్వే కార్యక్రమం గురించి వివరించి సూచనలు సలహాలు అందచేసి ఓటర్ లిస్టను బూత్ ఇంచార్జ్ లకు అందజేశారు. ప్రతి ఇంటికి బూత్ లెవల్ అధికారి వెంట టిడిపి బూత్ ఇన్చార్జులు ఉండాలని సూచించారు. ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలో అత్యంత పారదర్శకంగా ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో 57,58డివిజన్ల క్లస్టర్ ఆలా. తారక రామారావు, డివిజన్ అధ్యక్షులు కబీర్, కనకరావు, బోని. నాని, తిరుపతి,సత్యనారాయణ ఇమ్మానుయేల్, వేణు గోపాల్, పాండు, సాంబ శివరావు, పాపారావు మహిళలు శృతి, రాణి, లీల, సాయి, శైలజ , ఉపేంద్ర రేణుక తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం నుంచి 39 మంది ట్రిపుల్ ఐటీలకు ఎంపిక కావటం గర్వకారణం



విజయవాడ అనంత సూర్య :విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ప్రశంసనీయం. ట్రిపుల్ ఐటీ లకు ఎంపికైన విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.కొత్తపేట నియోజకవర్గం నుంచి 39 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీలకు ఎంపిక కావటం గర్వకారణం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సమావేశాన్ని ఏర్పరిచారు. విద్యార్థులను అభినందించి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. 100 రోజుల ప్రణాళిక వారి విజయానికి ఏ విధంగా కారణమైందో, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక విద్యావ్యవస్థలో వచ్చిన మార్పులను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు మొదలైనవి ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగారు.విద్యార్థులు మాట్లాడుతూ గతంలో కన్నా భోజనం బాగుందని, తమకు ఇచ్చిన విద్యార్థి మిత్ర కిట్లు బాగున్నాయని చెప్పి సంతోషం వ్యక్తం చేశారు.భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు.తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషితో ప్రస్ఫుటంగా చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం అపూర్వమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ విద్యార్థులు మరింతమంది ఆదర్శవంతంగా ముందుకు వెళ్లాలన్నారు. ట్రిపుల్ ఐటీ లో చదువుకున్నవారందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు పొందుతారని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కొత్తపేట మండలం నుంచి 15 మంది, రావులపాలెం మండలం నుంచి 5గురు, ఆత్రేయపురం మండలం నుంచి 11 మంది, ఆలమూరు నుంచి 8 మంది మొత్తం నియోజకవర్గ నుంచి 39 మంది ట్రిపుల్ ఐటీలకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులు తమ కృషిని మరింతగా కొనసాగించి భవిష్యత్తులో ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు. తాను ఇప్పటికే నాలుగో సారి శాసనసభ్యునిగా పనిచేస్తున్నానని,మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికైనప్పుడు అప్పట్లో పాఠశాలలు, హాస్టళ్ల భవనాలు కూడా సరిగా లేని పరిస్థితి ఉండేదని, 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పాఠశాలలు అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టారన్నారు. కౌన్సిలింగ్ విధానంలో మార్పులు తెచ్చారన్నారు.విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. ఆ విధంగా విద్యావ్యవస్థ ముందడుగు వేసిందన్నారు. మరలా ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతల స్వీకరించిన తర్వాత విద్యావ్యవస్థలో అనేక గుణాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.ఉపాధ్యాయుల నియామకాలతో పాటు, నాణ్యమైన బోధనను అందించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 రోజుల ప్రణాళిక అద్భుతాలు సృష్టించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపరచాల్సిన అంశాలపై విద్యార్థులతో చర్చించారు. ఆయా అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చూస్తానని వారితో అన్నారు.

# నో ఇన్వెస్ట్మెంట్ - ఫ్రీ క్రిప్టో మైనింగ్

**- వన్ వరల్డ్ - వన్ కరెన్సీ : ఇంటర్ లింక్ ప్రచారం.**

**- గుండు సూది టు బెంజ్ కారు.. అన్నీ కొనొచ్చు!**

**- ఇండియాలో 60 లక్షల మంది క్రిప్టో యూజర్లు!**

విజయవాడ అనంత సూర్య : గ్లోబల్ లీడర్, కోర్ అంబాసిడర్ మహేష్ మాగ్నేస్ విజయవాడ సామాన్యులకు సైతం ఇంటర్ లింక్ ల్యాబ్స్ తెలియజేసేలా భారీ ఆఫ్లైన్ ప్రచార కార్యక్రమాన్ని తాము నిర్వహించి, ఉచితంగా క్రిప్టో మైనింగ్ చేసుకోవడం ద్వారా మీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ను అందించిన వారు అవుతారని ఇంటర్ లింక్ గ్లోబల్ లీడర్, కోర్ అంబాసిడర్ మహేష్ మాగ్నేస్ అన్నారు. ఆదివారం విజయవాడలో ఇంటర్ లింక్ ప్రైవేట్ మెయిన్ నెట్ వేడుకలను మహేష్ మాగ్నేస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంపెయిన్ టెంట్ ప్రారంభించి, కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాగ్నేస్ మాట్లాడుతూ చాలామందికి ఇంటర్ లింక్ అంటే ఏమిటి అనే





సందేహం ఉంటుంది. ఇంటర్ లింక్ అనేది వెబ్-త్రీ బ్లాక్ చైన్ క్రిప్టో ప్రాజెక్ట్ అన్నారు. ముఖ్యంగా మనిషి మనుగడకు తగినట్లుగా ఆయా దేశాలు నగదు వినియోగం చేస్తుంటారని, అదేవిధంగా వన్ వరల్డ్, వన్ కరెన్సీ నినాదంతో ప్రపంచ దేశాలన్నీ ఒకే కరెన్సీ వినియోగించేలా ఇంటర్ లింక్ లాబ్స్ ఉచితంగా మొబైల్ క్రిప్టో మైనింగ్ యాప్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఎవరు కూడా ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఈ యాప్ ను ఉచితంగా డౌన్ లోడ్ చేసుకోని వినియోగించుకోవచ్చాన్నారు. ప్రతి రోజు 6 సార్లు ఎన్ లైటింగ్ బటన్ పై క్లిక్ చేస్తే టోకెన్స్ మైనింగ్ అవుతాయన్నారు. ఈ పక్రియ మొత్తం పూర్తి అయిన తర్వాత ఈకేవైసీ పూర్తి చేసుకోవడం ద్వారా అధికారికంగా కంపెనీ కస్టమర్ ను గుర్తించడం జరుగుతందున్నారు. త్వరలోనే లింకర్స్ మ్యాప్ అనేది రాబోతుందని, ఎవరైతే మైనింగ్ చేసుకున్న వినియోగదారుల కాయిన్స్ అన్ని వాలెట్ ద్వారా గుండు సూది నుంచి బేంజ్ కార్ వరకు, ఎలాక్ట్రానిక్ వస్తువులు, నిత్యావసరాలను కొనుగోలు చేసుకోవచ్చాన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 90 లక్షల మంది వినియోగదారులు ప్రతి రోజు మైనింగ్ చేసుకోవడం జరుగుతోంది. భారత్ లో 60 లక్షల మంది మైనింగ్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ బిల్డర్ పషెలి రాజేష్, దారా నరసింహా, ఎన్. ఎల్. రావు, శివరామకృష్ణ, గుంజా శివ, పుట్ల రమణ, వంగూరి వెంకన్న, చింతా గోపీ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో 'నాగబంధం' చిత్ర బృందం సందడి.. జూలై 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల!




అనంతపురం, జూన్ 15 అనంత సూర్య : అనంతపురం నగరంలో 'నాగబంధం - రహస్య నిధి' చిత్ర బృందం పర్యటన ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. జూలై 3వ తేదీన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు కథానాయకుడు, కథానాయికలు అధికారికంగా వెల్లడించారు. ఈ భారీ అంచనాలతో వస్తున్న చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా, నటీనటులు, సాంకేతిక నిపుణులు అనంతపురం నగరానికి విచ్చేశారు. ముందుగా నగరంలోని శ్రీకంఠం కూడలి వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని సినిమా విశేషాలను అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా చిత్ర బృందం మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీ వ్యయంతో తెరకెక్కించిన 'నాగబంధం' చిత్రాన్ని జూలై 3వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేస్తున్నామని తెలిపారు. అద్భుతమైన కథాంశంతో, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో రూపొందిన ఈ సినిమా ప్రతి ఒక్కరినీ తప్పకుండా అలరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రేక్షకులందరూ థియేటర్లకు వచ్చి సినిమాను చూసి, తమ శ్రమను ఆదరించి ఘన విజయం సాధించిపెట్టాలని వారు మనస్ఫూర్తిగా కోరారు. అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక అఖిల భారత (పాన్ ఇండియా) సినిమాలో కథానాయకుడిగా విరాట్ కర్ణ నటిస్తుండగా, అతనికి జోడీగా నభ నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా తమ అందచందాలతో, అభినయంతో ఆకట్టుకోనున్నారు. అలాగే ప్రముఖ నటుడు జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్ తదితరులు ఈ సినిమాలో అత్యంత కీలకమైన, శక్తివంతమైన పాత్రలు పోషిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిన ఈ రహస్య నిధి అన్వేషణ కథ ప్రేక్షకులకు ఒక సరికొత్త దృశ్యకావ్యాన్ని అందిస్తుందని నటీనటులు వివరించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని చిత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు.

# ఎస్ పికి ఓపిడిఆర్ ఫిర్యాదు

## గోడు వెల్లబోసుకున్న బాధితులు-రియల్టర్లు మోసం చేసారని ఫిర్యాదు

గుంటూరు అనంత సూర్య ప్రతినిధి : గుంటూరు జిల్లా ఎస్ పిని కలిసి ఒపిడిఆర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. బాలు, రాష్ట్ర నాయకులు వి. అప్పారావు కలిసి ఇళ్ళ స్థలాలకు లక్షలాది రూపాయలు కట్టించుకుని, తిరిగి ఇళ్ళ స్థలాలు కేటాయించి లేదని ఫిర్యాదు.


PGRS - Monday SP Office Guntur

| | | | |
|---|---|---|---|
| Grievance No | GNT202606158072 | | 15-06-2026 |
| | Police-->Crime-->Land Disputes / Property Disputes / Criminal Trespass / Civil Disputes / Money Matters | | |
| | DIVI SITARAMAIAH | | 9949315275 |
| | Guntur | | Guntur |
| | ARUNDALPET-01-(U), 21021142 | | 9-35-74/1, 9-35-74/1, NAKKAVANICHERUVU-(U), 21026008, Repalle, Bapatla |
| | Sho, Arundalpet | | |
| | 20 Day(s) | | 05-07-2026 |
| | Superintendent Of Police (Sp), Guntur Urban | | |

Grievance No

ఒపిడిఆర్ నాయకులతో పాటు మోసపోయిన 21 మంది బాధితులు ఉన్నారు. గుంటూరు నగరానికి చెందిన రావినేని చంద్రశేఖర్ సాయి బాబు,చప్పిడిసాంబశివరావు, బత్తిన శ్రీనివాస్ రావు,నాగండ్ల శ్రీనివాస్ రావులు అమరావతి మండలం వైకుంఠపురం గ్రామ పరిధిలో వీనస్ టౌన్ షిఫ్ నడిపారు. వీరు నలుగురు యజమానులుగా వ్యవహారించారు. 21 మంది బాధితులు ఆ నలుగురు యజమానులు చెప్పినట్టుగా వీనస్ టౌన్ షిఫ్ లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేశారు. వారు కేటాయించిన గజాలు ఇళ్ల స్థలాలకు వారు చెప్పినట్టు లక్షలాది రూపాయలు చెల్లిచారు. ఇందుకు సంబంధించిన ఆధారపత్రాలు కూడా ఉన్నాయి. యజమానులైన ఆ నలుగురిని 21 మంది బాధితులు ప్రశ్నించినప్పటికి నేటికి ఇళ్ల స్థలాలు కేయించలేదు. 21 మంది బాధితులు 2017లో డబ్బులు చెల్లించినట్లు, యజమాన్యం తీసుకున్నట్లు ఆధారపత్రాల మీదా సంతకాలున్నాయి. ఈరోజుకి వీనస్ టౌన్ షిఫ్ లో బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేదు. జిల్లాలోని రేపల్లే, బాపట్ల, చెరుకుపల్లి, తెనాలి తదితర ప్రాంతాలకు చెందిన బాధితులు సంవత్సరాల తరపడి, నిద్రహారాలు మాని, పనిమాని, ఆహారపానియాలు మాని, చెప్పులరిగేలా తిరిగిన బాధితుల గోడు యానమాన్యం పట్టించుకోలేదు. దీంతో ఇళ్ల స్థలాలు ఇప్పించాలని బాధితులు సోమవారం ఓపిడిఆర్ నాయకులు అండతో గుంటూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అధికారికి ఫిర్యాదు చేశారు. తమకు చట్ట ప్రకారం న్యాయం చేయలని కోరారు. యజమాన్యం తమకు మోసం చేసిందని, ఆధారాలతో వివరించారు. బాధితులకు చట్టప్రకారం తగు న్యాయం చేస్తామని జిల్లా ఎస్ పి బాధితులకు హామి ఇచ్చారు.

# బడి ప్రారంభం రోజే విద్యా కానుక ఇవ్వలేరా?

**- ప్రభుత్వ విద్యార్థుల మీద కూటమి ప్రభుత్వానికి నిర్లక్ష్యం ఎందుకు?**

**- గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో స్కూల్ మొదటి రోజే విద్యా కానుక పంపిణి**

**- జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన వైస్సార్సీపీ విద్యార్థి, యువజన నాయకులు**

**- ప్రభుత్వ విద్యని నాశనం చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**- కార్పొరేట్ విద్యకి కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యకి తూట్లు పొడుస్తున్న కూటమి సర్కారు**



అనంతపురం, జూన్ 15 అనంత సూర్య : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే విద్యా సామగ్రిని అందించాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం విడాలని కోరుతూ వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో యువజన, విద్యార్థి నాయకులు జిల్లా కలెక్టర్ ఆనంద్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరువు జిల్లాగా పేరొందిన అనంతపురంలో పేద విద్యార్థులు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, యూనిఫాంలు, షూస్, సాక్స్, బెల్ట్‌లు, ఇంగ్లీష్--తెలుగు నిఘంటువులు,వర్క్‌బుక్స్ వంటి కనీస అవసరాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడ్డారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జగన్ అన్న విద్యా కానుక ద్వారా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు అవసరమైన అన్ని వస్తువులు సమయానికి అందించారన్నారు. సీయంగా జగన్ పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించారని గుర్తు చేశారు. నేడు ప్రభుత్వ విద్యను నీరుగార్చే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన బాధ్యతను పక్కనపెట్టి,విద్యార్థుల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా బలోపేతం చేయాల్సిన సమయంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ, పేద విద్యార్థులను మరింత ఇబ్బందులకు గురిచేసే విధానాలను ప్రభుత్వం అనుసరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. డిజిటల్ యుగంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ట్యాబ్‌లు అందించి, నాణ్యమైన ఐబీ సిలబస్ ఆధారిత విద్యను అందించే దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యను హక్కుగా కాకుండా భారంగా మార్చే విధానాలను వెంటనే విరమించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. అనంతపురం వంటి వెనుకబడిన జిల్లాల్లో విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయ ప్రయోగాలు చేయొద్దని హితవు పలికారు. వెంటనే విద్యా కానుక ను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ యువజన విభాగం నగర అధ్యక్షులు శ్రీనివాస్ గురుదత్త, ఉపాధ్యక్షులు ఉదయ్,వినీత్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇండ్ల విజయ్ కుమార్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, నగర అధ్యక్షులు కైలాష్ నాయకులు నంద కిషోర్, సాయి, పులి కార్తికేయ, గౌరీ శంకర్, శారీక్, లోకేష్, రాహుల్ రెడ్డి, శివ, రఫీ, ఫయాజ్, గంగ శివుడు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు అభివృద్ధి, మైనారిటీ సమాజ సంక్షేమం కోసం నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది



విజయవాడ అనంత సూర్య : వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫారూఖ్ , ప్రభుత్వ సలహాదారుడు షరీఫ్ , గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు నజీర్ అహమ్మద్ , విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ , నూర్ బాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా , వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ ఆసీస్ , స్టేట్ ఉర్దూ అకాడమి చైర్మన్ ఫరక్ షుబ్లీ , స్టేట్ మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా , రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆశ తో కలిసి పాల్గొనడం జరిగింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరమవుతున్న ప్రతిభావంతులైన పేద విద్యార్థులను గుర్తించి, వారికి అవసరమైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, సహాయ సహకారాలు అందించేందుకు వక్ఫ్ బోర్డుతో కలిసి నా వంతు కృషి చేస్తాను."ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు. చదువుకోవాలనే తపన ఉన్న ప్రతి విద్యార్థికి అండగా నిలవడం నా బాధ్యతగా భావిస్తున్నాను.

# రైతు బజార్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## - కిసాన్ మోర్చా



ఏలూరు, జూన్ 16 అనంత సూర్య : రైతు బజార్లలో రైతులు, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు జిల్లాలో మరిన్ని రైతు బజార్లు ఏర్పాటు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకట్ రాంప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం టీఆర్ఎస్‌లో పలు సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు బజార్ల ద్వారా రైతుల నుంచి నేరుగా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు అందుతున్నప్పటికీ, అక్కడ సరైన వసతులు లేక రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రధాన గ్రామాలు, పట్టణాల్లో కొత్త రైతు బజార్లు ఏర్పాటు చేసి, అవసరమైన సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి రైతుకు వ్యక్తిగత సోలార్ పంపుసెట్లు అందించే పథకాన్ని తిరిగి అమలు చేయాలని కోరారు. గతంలో అమలైన స్వజలధార తరహాలో 40 శాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు అందిస్తే రైతులకు ఆర్థిక భరోసా కలగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు.

### కైకలూరులో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేయాలి

కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి మండలాల్లో రద్దీ ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్లు లేక ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కైకలూరు సంత మార్కెట్, కోరుకొల్లు రోడ్, మార్కెట్ యార్డ్ సమీపం, వెంకటరమణ థియేటర్ ప్రాంతాల్లో అత్యవసరంగా సౌచాలయాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

### కైకలూరు--ఏలూరు మధ్య ప్రత్యేక బస్సులు నడపాలి

ఉండి రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా కైకలూరు--ఏలూరు మార్గంలో ఆర్టీసీ బస్సుల సంఖ్య తగ్గిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి అరగంటకు ఒక షటిల్ బస్సు నడిపేలా ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

మహిళల ఉచిత బస్సు పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా బస్సులను నిర్దేశిత స్టాపుల్లో ఆపాలని, మహిళా ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీకృష్ణదేవరాయలు, ఓబీసీ మోర్చా నాయకులు వర్మ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లగడపాటి సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ తోట వరప్రసాద్, మీడియా సెల్ కన్వీనర్ బాడిత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే 'సర్' జులై 14 వరకూ ఇంటింటి సర్వే ఎన్యుమరేషన్



అమరావతి అనంత సూర్య :పత్రాలు ఇవ్వనున్న బీఎల్వోలు. వివరాలు నింపి వెనక్కి ఇస్తేనే ముసాయిదా జాబితాలో పేరు.అమరావతి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో అత్యంత కీలకమైన ఇంటింటి సర్వే రాష్ట్రంలో నుంచి ప్రారంభం కానుంది. జులై 14 వరకూ నెల రోజుల పాటు బూత్ స్థాయి అధికారులు (బీఎల్వో) ఇంటింటికీ వెళ్తారు. ప్రతి ఓటరుకూ రెండు ఎన్యుమరేషన్ ఫాంలు ఇస్తారు. వాటిలో ఓటరు పేరు, ఫొటో గుర్తింపుకార్డు నంబరు, చిరునామా వివరాలతో పాటు ఓటరు పాత ఫొటో ముద్రించి ఉంటాయి. మిగతా వివరాలను ఓటరు నింపాలి. అందుకు బీఎల్వోలు సహకరిస్తారు. పూర్తిచేసిన ఫాంలను బీఎల్వోలే వచ్చి తీసుకుంటారు. ఈ నెల రోజుల్లో ఎన్యుమరేషన్ ఫాంలు ఇవ్వడానికి, నింపినవాటిని తిరిగి తీసుకోవడానికి మూడుసార్లు బీఎల్వోలు ప్రతి ఇంటికీ వెళ్తారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తిచేసింది. మొత్తం 4.16 కోట్ల ఎన్యుమరేషన్ ఫాంలు ముద్రించింది. 46,397 మంది బీఎల్వోలు ఇందులో పాల్గొంటారు. ఈ ప్రక్రియపై వారికి ఈసీ ఇప్పటికే శిక్షణిచ్చింది. ఇప్పటికే 64.6% మ్యాపింగ్ పూర్తి.2002 నాటి ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకుని ప్రస్తుత జాబితాను పరిశీలించి మ్యాపింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4,16,18,359 మంది ఓటర్లు ఉండగా వారిలో 2,68,86,239 మందికి (64.6%) 2002లో జరిగిన సర్ ఓటర్ల జాబితాతో ఇప్పటికే మ్యాపింగ్ పూర్తిచేశారు. మరో 1,47,32,120 మంది మ్యాపింగ్ కావాల్సి ఉంది. ఓటర్ల జాబితాలో పేరున్నవారు ఎన్యుమరేషన్ ఫాంతో పాటు, 2002 నాటి జాబితాలో వారి లేదా కుటుంబీకుల వివరాలు పొందుపరిచి ఇస్తే చాలు. ఇతర పత్రాలేవీ అక్కర్లేదు. రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎన్ఏ) ఒక్కొక్కరు గరిష్ఠంగా 50 ధ్రువీకరించిన ఫాంలను బీఎల్వోలకు సమర్పించొచ్చు. 2002 నాటి జాబితాలో మీ పేరుంటే ఆ వివరాలు ఎన్యుమరేషన్ ఫాంలో నింపాలి. అప్పటి జాబితాలో మీ పేరు లేకపోతే.. మీ తల్లిదండ్రులు లేదా భార్య/భర్త లేదా ఇతరత్రా కుటుంబికులు, సంబంధికుల పేర్లు ఎవరివి ఉంటే వారి వివరాలు నమోదుచేయాలి. వీటితోపాటు పుట్టిన తేదీ, ఆధార్, మొబైల్ నంబరు, తండ్రి/సంరక్షకుడి పేరు, తల్లి పేరు, భార్య/భర్త పేరు, వారి ఎపిక్ నంబరు (అందుబాటులో ఉంటే) వివరాలు నింపి, కొత్త కలర్ ఫొటోలు అతికించి బీఎల్వోకివ్వాలి. రెండు ఫాంలలో ఒకదానిపై బీఎల్వో సంతకం చేసి దాన్నే రసీదుగా ఓటరుకు ఇస్తారు. దీన్ని భద్రపరుచుకోవాలి.జులై 14లోగా తిరిగివ్వాలి.పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంలను ఓటర్లు జులై 14లోగా తిరిగి బీఎల్వేలకు సమర్పించాలి. ఈ ఫాంలు వెనక్కి ఇవ్వనివారి పేర్లు జులై 21న విడుదలయ్యే ముసాయిదా జాబితాలో ఉండవు. ఎన్యుమరేషన్ ఫారాలు వెనక్కి ఇవ్వని ఓటర్లపై బీఎల్వోలు క్షేత్రసాధ్యయిలో విచారణ చేస్తారు. తెలుసుకున్న కారణాలను పోలింగ్ కేంద్రంలోని నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తారు. సరైన విచారణ చేపట్టకుండా, నోటీసు ఇచ్చి మాట్లాడే అవకాశం కల్పించకుండా జాబితా నుంచి ఎవరి ఓట్లూ తొలగించరు. ఈఆర్వో నిర్ణయంపై అభ్యంతరముంటే 15 రోజుల్లోగా జిల్లా మేజిస్ట్రేట్కు, 30 రోజుల్లోగా సీఈఓకు అప్పీలు చేసుకోవచ్చు. 2002 నాటి, ప్రస్తుత ఓటర్ల జాబితాలు పోలింగ్ కేంద్రాల వారీగా 'సీఈవో ఆంధ్ర' వెబ్సైట్లో ఉంటాయి. బీఎల్వోల వద్ద, రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్ల వద్ద లభిస్తాయి. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటరు ఎన్యుమరేషన్ ఫాంను ఆ ఇంటిపెద్ద లేదా ఇతర కుటుంబసభ్యులకు అందజేస్తారు. వారే ఆ ఓటరు వివరాలు నింపి, వారి తరపున సంతకం చేసి బీఎల్వోకు ఇవ్వాలి.సర్వే పూర్తయ్యాక

ఇంటింటి సర్వే పూర్తయిన తర్వాత జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. ఆ రోజు నుంచి ఆగస్టు 20 వరకూ క్లెయిమ్లు, అభ్యంతరాలపై దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్తగా ఓటరుగా చేరాలంటే ఫాం-6లో, చిరునామా మార్పునకు ఫాం-8లో, మృతులు, అనర్హుల పేర్లు తొలగింపునకు ఫాం-7లో దరఖాస్తు చేసుకోవాలి. సెప్టెంబరు 18 వరకూ వాటిని పరిశీలించి, అర్హతలు ఉంటే తుది జాబితాలో పేరు చేరుస్తారు. అనర్హులుగా తేలితే తొలగిస్తారు. సెప్టెంబరు 22న ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405